بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Huzur-e-Anwar 20.02.2015 (Telugu)**

**ముస్లిహ్ మౌవూద్ భవిష్యవాణికి ప్రతిరూపం నేనే, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిన భవిష్యవాణీలకు తానే దర్పణమని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు దైవ ప్రమాణము చేసి చెప్పిరి. పవిత్ర ఖుర్‌ఆన్ జ్ఞానములను అల్లాహ్ ఎంత అధికముగా నాకు బోధించినాడనగా ప్రళయ దినము వరకు ముస్లిం సమాజము నా పుస్తకములను చదవక తప్పదు.**

*హజ్రత్ అమీరుల్ ముఅమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 20.02.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

నేడు 20 ఫిబ్రవరి. ముస్లిహ్ మౌవూద్ భవిష్యవాణిగా ఈ రోజును అహ్మదియ్య జమాఅత్‌లో గుర్తింతురు. భవిష్యవాణి గురించి ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు వివిధ సందర్భములలో తెలిపిన విషయములను వారి మాటలలోనే నేడు ప్రస్తావింతును. అన్ని విషయములను వివరించలేను, కొన్నిటిని ప్రస్తావింతును. ముస్లిహ్ మౌవూద్ భవిష్యవాణి నేపథ్యమును వివరించుచు క్రీ.శ. 1944లో ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. నేటికి పూర్తిగా 58 సం॥ల క్రితం ఇదే హుష్యార్‌పూర్‌లో నా వ్రేలుకు ముందున్న గృహము అప్పుడు కొట్టం అనబడేది. అనగా అది నివాస యోగ్యముగా లేకుండెను. ఖాదియాన్‌లో కూడ అందరికి తెలియని ఒక అపరిచిత వ్యక్తి ఇస్లాం, ఇస్లాం స్థాపకుల పట్ల ప్రజల వ్యతిరేకతను చూచి విడిగా అల్లాహ్‌ను ఆరాధించుచు అతని సహాయ, సహకారా సంకేతమును యాచించుచు ఇక్కడికి వచ్చెను. 40 రోజుల దుఆల తర్వాత అల్లాహ్ అతనికి ఒక సంకేతమిచ్చెను. కొన్ని ప్రత్యేక లక్షణములతో కూడిన కుమారున్ని ప్రసాదింతుననుటయే ఆ ప్రత్యేక సంకేతము. అతడు ఇస్లాం ప్రపంచ కోణములకు అందించును. దైవజ్ఞానులను ప్రజలకు సూచించును. కరుణ, దయానుగ్రహ సంకేతమగును. ఇస్లాం ప్రచారమునకు ఉపయోగపడే ధార్మిక, ప్రాపంచిక విద్యలు అతనికి ప్రసాదించబడును. ప్రపంచ నలు మూలల వరకు ఖ్యాతి చెందు వరకు అతడు జీవించును.

మరల వారొకసారి ఇట్లనిరి. ఈ కరపత్రము ముద్రించబడినప్పుడు దీనిపై కూడ ప్రజలు విమర్శలు చేసిరి. అప్పుడు 22 మార్చి 1886 తేదీన మరో కరపత్రమును వారు ప్రచురించిరి. నాకొక కుమారుడు పుట్టుననడం ఒక భవిష్యవాణా! ప్రజలకు కుమారులు ఎల్లప్పుడు జన్మించరా ? మీకు కూడ కుమారుడు జన్మించినచో, అతని ద్వారా అల్లాహ్ ఒక ప్రత్యేక కార్యమగునని ఎట్లు నిరూపితమగును. ప్రజల విమర్శలకు సమాధానమిచ్చుచు వారిట్లనిరి. నేనొక కుమారుని భవిష్యవాణి గురించి మాత్రమే తెలిపినానా ? నాకొక కుమారుడు జన్మించునని నేనెక్కడున్నాను. నా దుఆలను ఆమోదించి అంతర, బాహ్య శుభములు

ప్రపంచమంతటా వ్యాపించుటకు కారణమగు పవిత్ర ఆత్మను పంపునని నాకు వాగ్దానము చేసెనని నేను చెప్పినాను. ఇది ఆ భవిష్యవాణి సారాంశము.

ఈ విషయము వైపు సూచించు వారిట్లనిరి. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వంశములో మూడు, నాలుగు వందల సం॥ల తర్వాత హ(జత్ ముస్లిహ్ మౌవూద్ వచ్చును, ఇప్పుడు రాడని కొందరందురు. అటువంటి వారు అల్లాహ్‌కు భయపడరు, వారు భవిష్యవాణి పదములను చూచి, గ్రహించవలెను. సంకేతమును చూపు శక్తి ఇస్లాంలో లేదని ఇప్పుడు విమర్శించడం జరుగుతుంది. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆ చేయగా ఇస్లాం సత్యమునకు నిదర్శనమగు కుమారుడు నేటికి మూడు వందల సంవత్సరముల తర్వాత కలుగునని ఈ విమర్శకులందురు. ఈ విషయమును ప్రపంచములో ఎవరైనా సముచితమని అనగలరా ? ఒక పిచ్చివాడు కూడ ఇటువంటి విషయమును అల్లాహ్, అతని ప్రవక్తకు అంటగట్టడు. ఈ సంకేతమును సమీపములోనే అనగా కోరిన వారు బ్రతికి వుండగానే ఈ సంకేతము బహిర్గతము కావలసియుండెను. ఇటులనే జరిగెను. బవిష్యవాణి ప్రకారము క్రీ.శ.1889లో నేను జన్మించినప్పుడు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో సంకేతమును కోరిన వారు సజీవముగా యుండిరి.

తమ ఒక స్వప్నమును తెలుపుచు హ(జత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. నా స్వప్నమునకు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి మధ్య గల పోలికలను నేను వివరింతును. నేను స్వప్నములో ఇట్లు చూచితిని. నేను మసీహ్ మౌవూద్‌ను, అతని పోలికను, అతని ఉత్తరాధికారిని అనే పదములు నా నోట వెలువడెను. ఈ పదములు నా నోట వెలువడుట నా కొరకు చాలా ఆశ్చర్యకరమైన విషయము. నా నోట ఏ పదములు వెలువడినవనే అందోళనతో నేను నిద్ర లేచే స్థితి ఏర్పడెను. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కరపత్రము 22 ఫిబ్రవరి 1986లో మసీహ్ ఆత్మ వచ్చును, అది ప్రపంచమునకు వచ్చి తన మసీహ్ ఆత్మ, సత్యపు స్ఫూర్తి శుభముతో అనేకులను వ్యాధుల నుండి రక్షించుననే ప్రస్తావన గలదని కొందరు మిత్రులు నాకు తెలిపిరి. ఈ భవిష్యవాణిలో కూడ మసీహ్ అనే పదము ఉపయోగించబడెను. నేను విగ్రహములను విరగ్గొంటించినట్లు కూడ చూచినాను. సత్యపు స్ఫూర్తితో అనేకులను వ్యాధుల నుండి రక్షించునను భవిష్యవాణి పదములలో ఇందుకు కూడ సంజ్ఞ గలదు. మూడవది నేను పరుగెత్తుచున్నాను, భూమి నా పాదముల క్రింద చుట్టబడుచున్నట్లు చూచినాను. వాగ్దత్త కుమారుని భవిష్యవాణిలో అతడు త్వర త్వరగా పెరుగుననే పదములు కూడ గలవు. స్వప్నములో నేనింకా ఇట్లు చూచినాను. నేను కొన్ని విదేశాలకు వెళ్లినాను. అక్కడ కూడ నేను నా పనిని పూర్తి చేయలేదు. ఇంకా ముందుకు వెళ్లాలని సంకల్పించుచున్నాను. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అందిన భవిష్యవాణిలో కూడ ఇటువైపు సూచన గలదు. అతడు ప్రపంచ నలు మూలల వరకు ఖ్యాతి చెందుననే పదములు అందులో గలవు. అతడు అంతర, బాహ్య విద్యలలో నిష్ణాతుడగునని భవిష్యవాణిలో గలదు. ఇటు వైపు కూడ నా స్వప్నములో సంజ్ఞ గలదు. స్వప్నములో నేను చాలా గట్టిగా ఇట్లు అంటున్నాను. ఇస్లాం విద్యలు, అరబ్బి విద్యలు, ఆ భాష తత్వజ్ఞానము నాకు తల్లి వడిలో ఆమె ఛాతి పాలతోనే త్రాగించబడినది. దైవ వైభవము ప్రత్యక్షమగుటకు అతడు కారణమగునని అందులో వ్రాసియున్నది. దీని గురించి కూడ స్వప్నములో స్పష్టత గలదు. స్వప్నములో మొదట అల్లాహ్,

తదుపరి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం, అనంతరం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంభాషించడం మొదలు పెట్టిరి. భవిష్యవాణిలో ప్రస్తావించబడినట్లు ఇది దైవ వైభవ విచిత్ర ప్రత్యక్ష్యముగా యుండెను. ఈ రెండింటిలో పోలిక యుండెను.

అతడు వైభవము, గొప్పతనము కలిగియుండునని భవిష్యవాణిలో వ్రాసి యున్నది. స్వప్నములో ఇట్లు చూపబడెను. ఒక జాతి యున్నది. వారిలో ఒక నాయకున్ని నియమించుచున్నాను. ఒక శక్తిమంతుడైన రాజు వలె నేను నా క్రింది వారిని ఆజ్ఞాపించుచున్నాను. ఓ అబ్దుష్షకూర్! ఫలానా దేశము సమీప కాలములో దైవ ఏకత్వమును విశ్వసించి, రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బోధనను ఆచరించవలెను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రవచనములను పాటించవలెనను బాధ్యత నీది. ఇందుకు నీవు నాకు సమాధానమివ్వ వలసివచ్చును. స్వప్నములో నా నోట వెలువడిన ఈ పదములు అనగా వైభవము, గొప్పతనము కలిగిన వ్యక్తి పదములే అగును. భవిష్యవాణిలో అతనిలో మేము మా ఆత్మను వేయుదుమనే ప్రస్తావన గలదు. అనగా అతనిపై దైవ వాణి అవతరించునని సూచించబడెను. స్వప్నములో కూడ ఇటు వైపు సంజ్ఞ గలదు.

క్రీ. శ. 1936 అభిప్రాయ సేకరణ సమావేశములో సహాబా (అనుచరులు), తాబయీన్ (రెండవ దశ అనుచరులు) అధిక సంఖ్యలో యున్నప్పుడు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఇప్పుడు మన జమాఅత్ ముందు ఖిలాఫత్ ప్రశ్న ఒక్కటే కాదు, ప్రవక్తుత్వ కాలపు సామీప్యము, వాగ్దానము చేయబడిన ఖిలాఫత్ ప్రశ్నలు కూడ గలవు. ఈ రెండు విషయములు ప్రతి ఖలీఫాను విశ్వసించే వారికి లభించవు. ఆ కాలపు ప్రజల విషయము అటుంచితే ఖలీఫాలు కూడ మన మాట, ఆచరణ, మన ఆదేశముల నుండి మార్గదర్శనము పొందవలసి యుండును. గౌ॥ ప్రథమ ఖలీఫా మృతి చెందిన రెండవ రోజు జమాఅత్ సభ్యులు ఏకమై నా ఖిలాఫత్‌తో ఏకీభవించినందున నేను ఖలీఫాను కాదు. హజ్రత్ ఖలీఫా అవ్వల్ ఖిలాఫత్ కంటే ముందే అల్లాహ్ తఆలాతో సువార్తవాణి పొంది నేను ఖలీఫా అగుతానని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినందున నేను ఖలీఫా అయినాను. నేను అవతారున్ని కాదు కాని నా ధ్వనిలో అల్లాహ్ ధ్వని గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఈ వార్త ఇవ్వబడినది. అనగా ఈ ఖిలాఫత్ స్థాయి ప్రవక్తుత్వము, ఖిలాపత్ మధ్య గలదు. అహ్మదియ్య జమాఅత్ ఈ సందర్భమును విస్మరించి అల్లాహ్ సన్నిధిలో గౌరవము పొందలేదు. ప్రతి రోజు సందేశహరులు రానట్లే వాగ్దత్త ఖలీఫా కూడ ప్రతి రోజు రారు.

మీరే ముస్లిహ్ మౌవూద్ అని ఎందుకు మీరు ప్రకటించరని ప్రజలు కోరగా వారిట్లనిరి. నేను ముస్లిహ్ మౌవూద్ అని నాతో ప్రకటింపజేయుటకు కూడ ప్రజలు కృసి చేసినారు. కాని నేనెన్నడు ఈ అవసరమును గుర్తించలేదు. నేనే ముస్లిహ్ మౌవూద్ అయినచో నేను ప్రకటించకపోయినను నా స్థాయిలో ఎలాంటి తేడా రాదు. అవతారుడు కాని వ్యక్తి గురించి భవిష్యవాణి యున్నచో ప్రకటించవలసిన అవసరం లేదని నా విశ్వాసము. కనుక ప్రకటించవలసిన అవసరం నాకేమున్నది.

క్రీ. శ. 1944లో ముస్లిహ్ మౌవూద్ ప్రకటన చేసినప్పుడు ఇట్లనిరి. మన జమాఅత్ మిత్రులు ఇటువంటి భవిష్యవాణీలను నా ముందుంచి వీటికి నేను ప్రతిరూపమని ప్రకటించవలసినదిగా పదే పదే

బలవంతము చేసిరి. ఈ ప్రశ్న అనేక సార్లు చేసి చాలా సమయము గడిచినది. అల్లాహ్ ఇష్టానుసారు ఒక సుదీర్ఘ కాలము తర్వాత బహిర్గతమగునని ఈ సుదీర్ఘ సమయము గురించి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణిలో సంజ్ఞ గలదు. మన జమాఅత్ మిత్రులు సదా ఈ భవిష్యవాణీలను నాతో అంటగట్టడం వలన ఏదేని తప్పుడు అభిప్రాయము ఏర్పడవచ్చుననే భయము వలన నేను శ్రద్ధతో ఈ భవిష్యవాణీలను చదవకపోయేది. నేను నేడు మొదటి సారి ఆ భవిష్యవాణీలన్నిటిని చదివినాను. ఆ భవిష్యవాణీలన్నిటిని చదివిన తర్వాత అల్లాహ్ ఈ భవిష్యవాణిని నా ఉనికిలోనే పూర్తి చేసినాడని నేను నమ్మకముగా చెప్పగలను. ఒక సమయమున వారు ప్రకటించుటకు వెనుకంజ వేయుచుండిరి, కాని మీరు ముస్లిహ్ మౌవూద్ అని అల్లాహ్ వారికి స్పష్టము చేసిన తర్వాత వారు విమర్శకులకు, నమ్మనివారికి బహిరంగ సవాలు కూడ విసిరి. నేను ముస్లిహ్ మౌవూద్ అని అల్లాహ్ ప్రమాణము చేసి నేను ప్రకటించుచున్నాను. ఒక రాబోయే వాగ్దత్త గురించి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన ఆ భవిష్యవాణీలకు అల్లాహ్ నన్నే ప్రతిరూపముగా చేసెను. నేను ఈ విషయములో అసత్యమాడినట్లు, ఆరోపించినట్లు భావించే వ్యక్తి నాతో ముబాహల చేయవచ్చును. ఎవరు సత్యవంతులో ఎవరు అసత్యులో అల్లాహ్ స్వయముగా ఆకాశ సంకేతములతో నిర్ణయించును.

భవిష్యవాణిలోని మరికొన్ని భాగములను నేను వివరింతును. అతడు అంతర, బాహ్య విద్యలతో పూరించబడునని భవిష్యవాణిలో గలదు. భవిష్యవాణిలో బాహ్య విద్యలతో పూరించబడుననగా ధార్మిక, పవిత్ర ఖుర్ఆన్ విద్యలను అల్లాహ్ స్వయముగా బోధకుడై నేర్పించును. నా అక్షరభ్యాసం ఏ విధముగా జరిగినదో నా బోధనలో మానవుని ప్రమేయం లేదని స్పష్టమగును. దేవదూత ద్వారా అల్లాహ్ నాకు పవిత్ర ఖుర్ఆన్ విద్య బోధించెను. ఒకరికి నిధి తాళం చెవి లభించినట్లే అల్లాహ్ నాకు పవిత్ర ఖుర్ఆన్ విద్యల తాళం చెవి ప్రసాదించెను. నా ముందుకు వచ్చే విద్యావంతుడు ప్రపంచములో లేడు. నేను అల్లాహ్ వాక్యముతోనే సమాధానమిత్తును. పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల ద్వారానే నేను అతని విమర్శలను రద్దు చేయగలను. అనేక విద్యలను నేను దేవదూతలతో నేర్చుకున్నాను. నాకొక సారి ఫాతిహా అధ్యాయము దేవదూత నేర్పించెను. ఫాతిహా అధ్యాయ జ్ఞానములు లెక్కించలేనంత విధముగా నాకు నేర్పబడినవి. ఏదేని ఒక ధర్మ, మత పండితుడు తమ ధర్మ పుస్తకము నుండి తెలుపగలిగిన జ్ఞానములను నేను ఒక ఫాతిహా అధ్యాయముతోనే అల్లాహ్ కృపానుసారము వెలువడించగలను. ఖిలాఫత్ పదవి లభించిన తర్వాత పవిత్ర ఖుర్ఆన్ జ్ఞానములను అల్లాహ్ ఎంత అధికముగా నాకు బోధించినాడనగా ప్రళయ దినము వరకు ముస్లిం సమాజము నా పుస్తకములను చదవక తప్పదు.

మొదటి సారి నేను 1907లో బహిరంగ ఉపన్యాసము చేసినాను. అప్పుడు హ్రజత్ ఖలీఫతుల్ అవ్వల్ (రజి) కూడ యుండిరి. నాకింకా గుర్తున్నది. నేను ఉపన్యాసము ముగించి కూర్చున్న తర్వాత హ్రజత్ ఖలీఫతుల్ అవ్వల్ (రజి) నిలబడి ఇట్లనిరి. నీవు చాలా మంచి ఉపన్యాసము చేసినావు. నేను నిన్ను సంతోషపెట్టుటకు ఇట్లనడం లేదు. నేను చాలా చదివేవాడిని, నేను పెద్ద పెద్ద పవిత్ర ఖుర్ఆన్ విశ్లేషణలను చదివినాను. గత విశ్లేషణలో లేని, నాకు కూడ తెలియని విషయములను నీను నీ ఉపన్యాసములో విన్నాను.

అతడు అంతర విద్యలతో పూరించబడును. దీని గురించి తెలుపుచున్నాను. అల్లాహ్‌కు ప్రత్యేకమైన

విద్యలను అంతర విద్యలందురు. అల్లాహ్‌తో వారి సంబంధము తెలియుటకు ప్రపంచములో ప్రత్యేక సేవకు నియమించబడిన వ్యక్తికే అతడు పరోక్ష విద్యను అందించును. తద్వారా వారు ప్రజల విశ్వాసమును తాజా చేయుదురు. ఈ విభాగములో కూడ అల్లాహ్ నాకు చాలా ప్రసాదించెను. పరోక్ష విద్యలతో కూడిన వేలాది స్వప్నములు, దైవవాణీలు అందినవి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితములో ఖిలాఫత్ ప్రశ్న తలెత్తని సమయములోనే నాకు దైవవాణి అందినది. అది ఈసా అలైహిస్సలాంను గురించి గల పవిత్ర ఖుర్ఆన్‌లోనిది. కాని అక్కడ ఈ పదములు గలవు. నేను నీ తిరస్కృతులపై నీ విశ్వాసులకు ఆధిక్యత ప్రళయ దినము వరకు ప్రసాధింతును. కాని నాకందిన దైవవాణిలో ఇంకా దృఢత్వవము గలదు. నేను నా ఉనికి సాక్ష్యముగా చెప్పుచున్నాను. నేను నీ తరస్కృతులపై నీ విశ్వాసులకు ఆధిక్యత ప్రళయ దినము వరకు ప్రసాధింతును. ఈ దైవవాణిని నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వినిపించినాను. వారు దానిని వ్రాసుకొనిరి. చాలా కాలము నుండి మిత్రులకు నేను ఈ దైవవాణిని వినిపించుచున్నాను. దీని ఫలితముగా ఏ ఏ విధముగా నాకు వ్యతిరేకత ఎదురైనది. కాని అల్లాహ్ నాకు విజయము ప్రసాదించెను.

అల్లాహ్ కృపానుసారము నేను అనేక రకాలుగా మూడును నాలుగు చేసేవాడిని. **ఒకటి** ఏమనగా నా కంటే ముందు మిర్జా సుల్తాన్ అహ్మద్ గారు, మిర్జా ఫజల్ అహ్మద్ గారు, ప్రథమ బషీర్ జన్మించగా నేను నాలుగవ వాడిని. **రెండవది**: నా తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ముగ్గురు కుమారులు జన్మించిరి. ఈ విధముగా కూడ నేను మూడును నాలుగు చేసినాను. మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించడంలో ఆధ్యాత్మికముగా వారికి ముగ్గురు కుమారులుండిరి. మిర్జా సుల్తాన్ అహ్మద్ గారు వారి ఆధ్యాత్మిక కుమారులలో లేకుండిరి. నా కాలము వచ్చినప్పుడు వారు నా ద్వారా బైఅత్ చేసి జమాఅత్‌లో ప్రవేశించు ఏర్పాటు అల్లాహ్ చేసెను. ఈ విధముగా కూడ నన్ను మూడును నాలుగు చేసే వాడిని చేసెను. ఈ భవిష్యవాణిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1886లో చేసిరి. నేను 1889లో జన్మించినాను. అనగా భవిష్యవాణి తర్వాత నాలుగవ సం॥ నేను పుట్టినాను. ఇటులనే జరిగెను. దాని ప్రకారమే నేను జన్మించినాను.

అతని అవతరణ అల్లాహ్ వైభవమును ప్రత్యక్షపరచు విధముగా యుండునని భవిష్యవాణిలో తెలుపబడెను. ఈ భవిష్యవాణిని అల్లాహ్ నా ద్వారా పూర్తి చేసెను. నేను ఖిలాఫత్ పొందిన తార్వత మొదటి ప్రపంచ యుద్ధము సంభవించినది, అనంతరం రెండవ ప్రపంచ యుద్ధం సంభవించినది. వీటి ద్వారా దైవ వైభవము బహిర్గతమగును.

అతడు ఖైదీలకు విముక్తి కలిగించుటకు కారణమగునని భవిష్యవాణిలో గలదు. ఈ భవిష్యవాణిని అల్లాహ్ నా ద్వారా పూర్తి చేసెను. మొదట ఏమనగా అతి నీచ, ఘోర పరిస్థితిలో యున్న ముస్లిములకు శ్రద్ధ లేని జాతులకు అల్లాహ్ నా ద్వారా మార్గదర్శనము ప్రసాదించెను. వారు ఖైదీల వలె జీవితమును గడుపుచుండెను. కాశ్మీర్ సంఘనట కూడ ఈ భవిష్యవాణికి ఒక గట్టి నిదర్శనము. ఈ సంఘటనలను గంభీరముగా పరిశీలించిన ప్రతి వ్యక్తి నా ద్వారానే కాశ్మీర్ వాసులకు విముక్తి లభించి, వారి శత్రువులకు ఓటమి కలిగినదని విశ్వసించక వుండలేడు.

ఈ బవిష్యవాణిలో రెండు చాలా పెద్ద భాగములు గలవు. భవిష్యవాణిలో మొదటి భాగము ఏమనగా నీ పేరు ప్రపంచ నలుమూలల వరకు వ్యాపించునని అల్లాహ్ వారికి తెలిపెను. కేవలము కుమారుడు జన్మించినచో వారి పేరు ప్రపంచ నలుమూలలకు వ్యాపించదు. వారి నామము ప్రపంచమంతటా వ్యాపించే కార్యము సంభవించనంత వరకు ఇది సాధ్యము కాదు. ప్రపంచమంతటా వారు ఖ్యాతి చెందే పరిస్థితులు ఏర్పడినప్పుడే

ఈ భవిష్యవాణి అసాధారణమైనదగును.  ఇటులనే జరిగినట్లు మనము చూచెదము. నేను జన్మించిన రెండు, రెండున్నర నెలల తర్వాత వారు బైఅత్ తీసుకున్నారు. ఈ విధముగా అహ్మదియ్య జమాఅత్ స్థాపించబడినది. భవిష్యవాణిలోని వివిధ భాగములు గొప్ప రీతిలో ఎన్నో సార్లు పూర్తి అయినవి. వివిధ చోట్ల పూర్తి అయినవి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమును బహిర్గతము చేసినవి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఇస్లాం గొప్పతనమును పెంచినవి. అల్లాహ్ వారిపై సదా తన కరుణను కురిపించుగాక! మన బాధ్యతలను కూడ నిర్వర్తించు అనుగ్రహము మనకు కలిగించుగాక! (ఆమీన్)

ముగింపులో హుజూరె అన్వర్ గౌ॥ మౌలానా ముహమ్మద్ సిద్దీఖ్ షాహిద్, ముబల్లిఘ్ సిల్సిలా గుర్దాస్‌పూరి గారి మరణ వార్తను తెలుపుచు వారి సతకర్మలను, సేవలను ప్రస్తావించిరి. నమాజుల తర్వాత హుజూరె అన్వర్ వారి అంత్యక్రియ ప్రార్థన చదివించిరి.

✡ ✡ ✡